గంజాయి రిసీవర్ అరెస్ట్

పరారీలో స్మగ్లింగ్ ముఠా

కారుతో పాటు గంజాయి స్వాధీనం

సిటీబ్యూరో, జనవరి 23(నమస్తే తెలంగాణ): ఒడిశా కేంద్రంగా నగరానికి గంజాయి సరఫరా చేస్తున్న ముఠాపై ఎస్‌టీఎఫ్ పోలీసులు దాడులు జరిపారు. అయితే పోలీసుల దాడులను ముందే పసిగట్టిన ముఠా గంజాయితో ఉన్న కారును వదిలి పారిపోగా, గంజాయి తీసుకునేందుకు వచ్చిన వ్యక్తిని అరెస్టు చేశారు. మరో నలుగురిపై కేసు నమోదు చేశారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ నంద్యాల అంజిరెడ్డి కథనం ప్రకారం... కె.సతీశ్, ఎస్.రజిత ఒడిషా కేంద్రంగా నగరానికి గంజాయి రవాణా చేస్తున్నారు. సమాచారం అందుకున్న ఆబ్కారీ పోలీసులు గురువారం నాంపల్లి ప్రాంతంలో మాటు వేశారు. కాగా, ధూల్‌పేటలోని యోగేష్ జాదవ్‌కు గంజాయి ఇవ్వడానికి కారులో వచ్చిన సతీశ్ నాంపల్లి ప్రాంతానికి చేరుకుని యోగేష్ జాదవ్ కోసం వేచి ఉన్నాడు. అంతలోనే ఆబ్కారీ పోలీసుల రాకను పసిగట్టిన నిందితుడు కారు వదిలో అక్కడి నుంచి పరారయ్యాడు. అదే సమయంలో గంజాయి తీసుకునేందుకు వచ్చిన యోగేష్ జాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి, కారు, అందులో ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అయితే గంజాయి సరఫరాలో సతీశ్‌తో పాటు రంజిత, ఎం.ప్రశాంత్, రాహుల్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నట్లు విచారణలో తేలడంతో వారిపై కూడా కేసులు నమోదు చేసినట్లు ఈఎస్ అంజిరెడ్డి తెలిపారు. నాంపల్లి ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, గంజాయి పట్టుకున్న వారిలో సీఐలు చంద్రశేఖర్, సుధాకర్‌వర్మ, ఎస్ఐ సాయికిరణ్, హెడ్ కానిస్టేబుళ్లు భాస్కర్‌రెడ్డి, అజీమ్, సుధీర్, కానిస్టేబుళ్లు ప్రకాశ్, రాకేశ్, మహేశ్ తదితరులున్నారు.

అందుబాటులోకి డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థ

దేశంలోనే రాచకొండలో మొదటిది : కమిషనర్ సుధీర్‌బాబు

మొదటి దశలో మహేశ్వరం జోన్‌లో ప్రారంభం

సిటీబ్యూరో, జనవరి 23(నమస్తే తెలంగాణ): రాచకొండలో డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థను దేశంలోనే మొదటి సారిగా అందుబాటులోకి తెచ్చినట్లు కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. గురువారం మహేశ్వరం జోన్‌లోని అన్ని పోలీస్‌స్టేషన్లలో కమ్యూనికేషన్ వ్యవస్థను అనలాగ్ నుంచి డిజిటల్‌కు మార్చినట్లు, ముందు మిగతా జోన్లలోని అన్ని ఠాణాలకు ఇదే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తామని ఆయన వెల్లడించారు. మహేశ్వరంలో జోన్‌లోని 1715 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న 10 లాఅండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్ల అధికారులు, సిబ్బంది ఎలాంటి అంతరాయం లేకుండా వేగంగా సమాచారం అందించేందుకు కొత్త వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. ఈ వ్యవస్థను ప్రారంభించేందుకు ఎలాంటి వ్యయం చేయలేదని, ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరికరాల సాయంతోనే ఈ నూతన డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు సుధీర్‌బాబు తెలిపారు. గురువారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయం నుంచి కొత్త కమ్యూనికేషన్ వ్యవస్థను ప్రారంభించారు. కార్యక్రమంలో డీఐజీ ఐటీ అండ్ కమ్యూనికేషన్ జె.శ్రీనివాసరావు, ఎస్సీ డీసీపీ నర్సింహారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

కనుము రోజే కడతేర్చాడు..!

- పొద్దంతా ముక్కలు చేసి.. హీటర్‌లో మరుగపెట్టిన కిరాతకుడు
- బొక్కలను ఉడికించి చూర చేసి టాయిలెట్‌లో వేసి
- భార్య మృతదేహం దొరకకుండా పక్కా స్కెచ్
- ఆధారాల సేకరణ కోసం తలలు పట్టుకుంటున్న పోలీసులు
- అత్యాధునిక సాంకేతికతతో ఆధారాల సేకరణపై దృష్టి
- రంగంలోకి క్లూస్, ఫోరెన్సిక్ బృందాలు

జిల్లెలగూడ వెంకటేశ్వర కాలనీలో గురు మూర్తి నివాసం ఉండే భవనం

సిటీబ్యూరో, జనవరి 23(నమస్తే తెలంగాణ): అత్యంత దారుణంగా భార్యను హతమార్చి నరరూప రాక్షసుడిగా మారిన భర్త వ్యవహారంపై రాచకొండ పోలీసులు లోతైన దర్యాప్తు జరుపుతున్నారు. మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో భార్యను హత్య చేసి ముక్కలుగా చేసి ఉడికించి, వాటిని చూరగా చేసిన కిరాతకుడైన భర్త గురుమూర్తి ఘటన తెలిసిందే. పోలీసులకు ఆధారాలు సేకరించడం పెద్ద తలనొప్పిగా మారిం. భార్యను హతమార్చిన భర్త పక్కా స్కెచ్‌తో మృతదేహం ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డాడని పోలీసులు భావిస్తున్నారు. అయితే ఆధారాలు సేకరించేందుకు సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. 2018లో ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన నరబలి కేసులో బ్లూరేస్ లైటింగ్ సాంకేతిక పరిజ్ఞానంతో గోడ రంధ్రాలు, ఫ్లోరింగ్ టైల్స్ మధ్యలో ఉన్న శుభ్రం చేసిన తరువాత కూడా మిగిలిపోయిన రక్తనమూనాలను సేకరించి ఆధారాలను రాబట్టిన విషయం తెలిసిందే. అదే పరిజ్ఞానాన్ని ప్రస్తుతం ఈ కేసులో కూడా పోలీసులు ఉపయోగించారు.అంతేకాకుండా ఈనెల 14 నుంచి 16వ తేదీ మధ్య కాలంలో గురుమూర్తి మాట్లాడిన సెల్ ఫోన్ కాల్స్‌ను కూడా పోలీసులు విశ్లేషిస్తున్నారు. కాగా గురువారం క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ విభాగాలు పలు ఆధారాలు సేకరించాయి. ఈ ఆధారాలను విశ్లేషించిన తరువాతే ఘటనపై స్పష్టత వస్తుందనే భావనలో పోలీసులు ఉన్నారు.

జిల్లెలగూడలోని వెంకటేశ్వరనగర్‌లో నివాసముండే గురుమూర్తి, వెంకట మాధవి దంపతుల మధ్య సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్లాలనే విషయంలో గొడవ జరిగినట్లు తెలిసింది. 14వ తేదీ తమ ఇద్దరు పిల్లలను గురుమూర్తి తన బంధువుల ఇంట్లో దింపి రాగా, 15వ తేదీన ఇద్దరి మధ్య గొడవ జరగడంతో గురుమూర్తి మాధవిని కొట్టి చంపినట్లు వెల్లడైంది. అదేరోజు కనుము పండుగ కావడంతో ఆమె శరీరాన్ని ముక్కలుగా కోసి ఆధారాలు లేకుండా చేయాలని ప్లాన్ చేశాడు. ఆ ఇంట్లో ఉన్న మిగతా కిరాయి దారులు కూడా పండుగకు ఊరెళ్లడంతో ఆ ఇంటి ఆవరణలో ఎవరు కూడా లేరు. దీంతో పక్కింట్లో ఉన్న వారు ఎవరు కూడా తమపై దృష్టి సారించేందుకు అవకాశముండదని, ఏదైనా వాసన వచ్చినా పండుగ రోజు కాబట్టి ఏదో చేసుకుంటున్నారనే ధోరణి ఉంటుందని భావించాడు. హత్య చేసిన తరువాత ఆమె శరీర భాగాలను ముక్కలుగా కోసి, వాటిని హీటర్‌లో మరుగ పెట్టి, ఆ తరువాత బయటపడ్డ బొక్కలను కుక్కర్‌లో ఉడికించి, దీనికి పెద్ద స్టౌవ్‌ను వాడాడు. ఆ తరువాత వాటిని మిక్సీలో వేసి పొడి చేసి, వాటన్నింటిని టాయిలెట్‌లో వేసి ఫ్లష్ చేసినట్లు నిందితుడు వెల్లడించడంతో అన్ని విషయాలను పోలీసులు పరిశీలించారు.

హీటర్, కుక్కర్, టాయిలెట్, మాంసం కొట్టే చెక్క మొద్దు, గోడలపై ఉండే రక్తపు మరకలు, అక్కడ లభించిన వెంట్రుకుల, గాజులు ఇలా చిన్న చిన్న వస్తువులను ఫోరెన్సిక్ విభాగం సేకరించింది. ఆధారాలు బయట పడకుండా ఉండేలా ఇల్లు, బాతురూమ్, గోడలను శుభ్రం చేసినా క్లూస్ టీమ్‌తో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో అక్కడ ఆధారాలు సేకరించినట్లు సమాచారం. అయితే సేకరించిన ఆధారాలను విశ్లేషించి పోలీసులు ఈ హత్య విషయంలో ఒక నిర్ధారణకు రానున్నారు.

సీసీ కెమెరాలు కీలకం!

భార్యను హత్య చేసి ఆధారాలు లేకుండా చేసిన తరువాతే గురుమూర్తి తన అత్త మామలకు ఫోన్ చేశాడు. ఆ తరువాత 18వ తేదీన వారితో కలిసి వెళ్లి మీర్‌పేట్ పోలీసులకు మిస్సింగ్‌పై ఫిర్యాదు చేశాడు. గురుమూర్తిపై అనుమానంతో పోలీసులు సీసీ కెమెరాలను తనిఖీ చేయగా.. 14వ తేదీన మాధవి ఇంట్లోకి వెళ్లినట్లు ఉన్నది.. ఆ తరువాత ఆమె బయటకు వచ్చిన ఆనవాళ్లు లేకపోవడంతో పక్కా ప్లాన్‌తో హత్య చేశాడని పోలీసులు భావిస్తున్నారు. దాంతోపాటు సీసీ కెమెరాలలో గురుమూర్తి ఏదో సంచిలో తీసికెళ్లిన ఆనవాళ్లు కూడా లభించాయి. బీఎన్ఎస్ చట్టంలో ఎలక్ట్రానిక్‌కు సంబంధించిన సాక్ష్యాలు కూడా చెల్లుతాయి. దీంతో క్లూస్ టీమ్ ఇచ్చే సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరాల పుటేజీలు ఇప్పుడు పోలీసులకు కీలకంగా మారనున్నాయి. ఇదిలా ఉండగా పోలీసులు ఈ ఘటనపై ఎవరూ స్పందించడంలేదు. గురుమూర్తి చెబుతున్న మాటలు ఎంత వరకు నిజమనేది కూడా అనుమానిస్తున్నారు. మరో పక్క గురుమూర్తికి మరో మహిళతో సంబంధాలున్నాయనే అనుమానాలు రావడంతో, మాధవిని వదిలించేందుకు పక్కా ప్లాన్‌తో సంక్రాంతికి అందరిని పంపించేసి హతమార్చాడా? అనే కోణంలోనూ పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై ఒకటి రెండురోజుల్లో పూర్తి స్పష్టత ఇస్తామని పోలీసులు పేర్కొంటున్నారు. మాధవి హ్యాత మిస్టరీని పోలీసులు ఎలా ఛేదిస్తారన్నది సందిగ్ధంగా మారింది. పోలీసులు మాత్రం ఇప్పటికీ హత్య జరిగినట్లు ఎక్కడా చెప్పడం లేదు. మాధవి అదృశ్యంగానే భావిస్తున్నామని మీర్‌పేట సీఐ నాగరాజు తెలియజేస్తున్నారు.

ప్రతిఒక్కరి జీవితంలో క్రీడా సమయం ఉండాలి

సిటీ పోలీస్ స్పోర్ట్స్‌మీట్ ముగింపులో

సీఎస్ శాంతకుమారి

సిటీబ్యూరో, జనవరి 23(నమస్తే తెలంగాణ): ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడా సమయం ఉండాలని, క్రీడలు ఆడటం వలన శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి అన్నారు. గురువారం ఎల్బీస్టేడియంలో జరిగిన హైదరాబాద్ పోలీస్ స్పోర్ట్స్ మీట్ 2025 ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. నాలుగు రోజులపాటు సిటీ పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో 2వేల మంది సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీల్లో కార్ హెడ్ క్వార్టర్స్ మొదటి విజేతగా, సీఎస్‌డబ్ల్యూ, టాస్క్‌ఫోర్స్ విభాగాల జట్లు రెండో స్థానంలో నిలిచాయని అన్నారు. మరికొన్ని రోజుల్లో స్టేట్ లెవల్ ఛాంపియన్‌షిప్ కూడా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల సమక్షంలో పురుషులు, మహిళలకు 100 మీటర్ల పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్, గుర్రాల జంపింగ్, పెగ్గింగ్, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో లలితా ఆనంద్, నగర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గాలిపటం దారం తీస్తుండగా.. విద్యుదాఘాతంతో బాలుడి మృతి

నేరేడ్‌మెట్, జనవరి 23: విద్యుదాఘాతానికి గురై ఓ బాలుడు మృతి చెందిన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. అర్జున అపార్ట్‌మెంట్ సమీపంలో నివాసం ఉంటున్న హసీదుల్ హాక్ తనయుడు ఎస్కే.అయాన్(10) స్థానిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్నాడు. ఈనెల 21వ తేదీన స్కూల్ నుంచి ఇంటికి వస్తుండగా.. విద్యుత్ తీగలకు గాలిపటం దారం వేలాడుతున్నది. గాలిపటానికి ఉన్న దారాన్ని బాలుడు లాగగా.. విద్యుత్ తీగలు అంటుకుని బాలుడికి తలిగింది. దీంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే స్థానికులు కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే బాలుడిని ఆర్మీ దవాఖానకు తరలించగా.. బాలుడు అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

చైల్డ్ ఫోర్నోగ్రఫీ డౌన్‌లోడ్.. ముగ్గురు అరెస్ట్

సిటీబ్యూరో, జనవరి 23(నమస్తే తెలంగాణ): చైల్డ్ ఫోర్నోగ్రఫీతో సంబంధమున్న మూడు కేసుల్లో ముగ్గురు నిందితులను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లైటెడ్ చిల్డ్రన్(ఎన్‌సీఎంఈసీ) పోర్టల్ నుంచి వచ్చిన సమాచారంతో మూడు వేర్వేరు కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు సైబర్‌క్రైమ్స్ డీసీపీ కవిత తెలిపారు. ఇంటర్‌నెట్‌లో చైల్డ్ ఫోర్నోగ్రఫీని సెర్చ్ చేయడం, వీడియోలు డౌన్‌లోడ్ చేయడం, వాటిని సోషల్‌మీడియాలో పోస్టు చేసి, సర్క్యులేట్ చేయడం నిషేధం. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా చేశారంటే వారిని ఎన్‌సీఎంఈసీ పోర్టల్ గుర్తిస్తుంది. ఇందులో భాగంగానే హైదరాబాద్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగాలు చేసే ముగ్గురు యువకులు వేర్వేరుగా పిల్లలకు సంబంధించిన అశ్లీల వీడియోలు ఇంటర్‌నెట్‌లో చూసి వాటిని డౌన్‌లోడ్ చేశారు. ఆ తరువాత నకిలీ స్నాప్‌చాట్, ఇన్‌స్టాగ్రామ్స్ ఐడీలలో తయారు చేసి అందులో పోస్టు చేశారు. దీనిపై వేర్వేరు కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేశారు. చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ మెటీరియల్(సీఎస్ఏఎం) నేరమని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే సైబర్ టిప్ లైన్ రిపోర్టు ఆధారాలతో కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తామని డీసీపీ తెలిపారు.

మియాపూర్‌లో సినీ దర్శకుడి అదృశ్యం

మియాపూర్, జనవరి 23: ఓ సినీ దర్శకుడు అదృశ్యమైన సంఘటన మియాపూర్ ఠాణా పరిధిలో చోటుచేసుకున్నది. మియాపూర్ పోలీసులు తెలిపిన ప్రకారం.. మియాపూర్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ ఎస్‌వీహెచ్ ప్లాజాలో కొంత కాలంగా ఉంటున్న ఓం రమేశ్ కృష్ణ(46)తమిళ సినీ దర్శకుడిగా పని చేస్తున్నాడు. ఈనెల 4వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన రమేశ్ కృష్ణ తిరిగి రాలేదు. భార్య సహా కుటుంబ సభ్యులు అతడి ఆచూకీ కోసం ఎంత వెతికినా ఫలితం లభించలేదు. దీంతో దర్శకుడి భార్య శ్రీదేవి మియాపూర్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తప్పుడు సమాచారం ఇచ్చిన నిందితుడి అరెస్టు

జె. చంద్రం

ఖైరతాబాద్, జనవరి 23 : రోడ్డు ప్రమాదం చేసి.. పోలీసులకు పట్టుబడి.. వారికి తప్పుడు సమాచారం ఇచ్చిన నిందితుడిపై అదనంగా కేసులు నమోదయ్యాయి. పంజాగుట్ట డీఐ బి.శ్రవణ్ కుమార్ తెలిపిన ప్రకారం.. మద్యం మత్తులో ఓ లారీని రివర్స్ చేసి ఓ సిటీ బస్సును ఢీకొట్టగా, దాని విండ్ షీల్డ్, సైడ్ మిర్రర్ ధ్వంసమైంది. ఈ కేసులో బుధవారం డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులకు అతడి పేరును జె.రవి అని చెప్పుకొని అదే పేరుతో ఉన్న ధ్రువీకరణ పత్రాలు అప్పగించారు. అనుమానం వచ్చిన పోలీసులు లోతుగా విచారణ జరుపగా, అతడి పేరు జె.చంద్రం అని, జె.రవి అతడి సోదరుడి పేరని, పత్రాలు కూడా అతడి పేరిట ఉన్నట్లు గుర్తించారు. గతంలో అతడిపై సిద్దిపేటలో హత్య కేసుతోపాటు గృహ హింస కేసులు కూడా ఉన్నట్లు విచారణ తేలింది. ఈ మేరకు రోడ్డు ప్రమాదం కేసుతోపాటు పోలీసులను తప్పుదోవ పట్టించినందుకు అదనంగా మరో కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం అతడిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు డీఐ శ్రవణ్‌కుమార్ తెలిపారు.

ట్రావెల్ బుకింగ్స్ పేరుతో మోసం.. నిందితుడి అరెస్టు

తల్లెం దినేష్ కుమార్ రెడ్డి

ఖైరతాబాద్, జనవరి 23: తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ.. పేర్లు మార్చుకుంటూ ట్రావెల్ బుకింగ్స్ పేరుతో అమాయకులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో పలు పోలీస్‌స్టేషన్లలో అతనిపై అనేక కేసులు నమోదయ్యాయి. ఎట్టకేలకు గురువారం ఆ నిందితుడు పోలీసులకు చిక్కాడు. పంజాగుట్ట డీఐ బి.శ్రవణ్‌కుమార్ తెలిపిన ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజంపేటకు తల్లెం దినేశ్‌కుమార్ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో ట్రావెల్స్ బుకింగ్, వీసా పేరుతో దుకాణాలను ఏర్పాటు చేసి ఫేక్ బుకింగ్, వీసాలు ఇస్తూ అమాయకులను మోసం చేస్తూ వస్తున్నాడు. అంతేకాకుండా తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు సైతం పాల్పడ్డాడు. 2010లో ఏపీలోని రాయచోటి పోలీసు స్టేషన్‌లో అతడిపై దొంగతనం కేసు నమోదైంది. అదే సంవత్సరం ఆత్మకూరు, ఓబులవారిపల్లి, రాజంపేట, మన్నూరు, కోడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చీటింగ్, దొంగతనాల కేసులు, బంగారుపాల్యం పోలీస్‌స్టేషన్లలో నాన్‌బెయిలబుల్ కేసు సైతం నమోదు చేశారు. 2011లో ఒక్క రాజంపేట పోలీస్‌స్టేషన్‌లోనే నాలుగు కేసులు పెట్టారు. 2015లో సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని కూకట్‌పల్లి పీఎస్, పంజాగుట్ట పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. కాగా, ఏ ప్రాంతానికి వెళ్లినా పేర్లు మార్చుకుంటూ, ఫేక్ ఐడీలను పెట్టి తిరిగి అదే వ్యాపారాన్ని కొనసాగిస్తూ వస్తున్నాడు. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోనూ సోమాజిగూడలో ట్రావెల్స్ బుకింగ్ సంస్థను ఏర్పాటు చేసి అనేక మందిని ఫేక్ వీసాలతో మోసం చేశాడు. ప్రస్తుతం అతడి పేరును సింగమనేని సిద్ధార్‌రెడ్డిగా మార్చుకొని సన్నీ ట్రాన్సిట్ ట్రావెల్స్ రెండు బస్సులను నడుపుతున్నాడు. గత 15ఏండ్లుగా రెండు తెలుగు రాష్ట్రాల పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్న నిందితుడు దినేష్ కుమార్ రెడ్డిని ఎట్టకేలకు పంజాగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-326937

★సుశీల్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోం: ఇంటి వాతావరణం, శాకాహార భోజనం, వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్, ఆయా, అటెండర్ సౌకర్యం. మియాపూర్, Hyd. 9030008981. NT-339216

BUSINESS OFFER

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

PLOT FOR SALE

★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

★శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/- (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027. NT-326927

PLOT FOR SALE

★JB's INFRA PROJECTS offering Highway Facing HMDA, DTCP Plots Kongarakalan, Ibrahimpatnam, Mall, Choutuppal. Bank Loan avilable. Call for more details: 9985247475. NT-338993

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ॥ డె॥ స్పాట్ రిజి॥ విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

PLOTS & LANDS FOR SALE

★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు ''ఓపెన్ ప్లాట్లు'' మరియు ''వ్యవసాయ భూములు'' అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

LAND FOR SALE

★మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-337362

BUILDING & CONSTRUCTION

★కేవలం 1,700/- లకే per Sft. నాణ్యమైన మెటీరియల్‌తో, 100% వాస్తు, క్వాలిటీ ఇంజినీర్లచే మీకు నచ్చిన రీతిలో ఇండ్లు, బిల్డింగ్‌లు కట్టి ఇవ్వబడును. 6303322780. NT-327010

WANTED

jobs Apply Now!

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499. NT-327009-All

CHANGE OF NAME

★I, SRIRAMULA RAJYAM, W/o. Late Sreeramula Laxman, R/o. H.No.13-1-103, Revenue Colony, Bhadrachalam, Badradri Kothagudem District, TG-507 111, have intended to Change My Name from SRIRAMULA RAJYAM to PODAPATI RAJYAM for all future purpose. NT-329006

★I, VEMULA UMAMAHESHWAR, R/o. 17-57/30, Vishnupuri Enclave, Peerzadiguda, Ghatkesar, Medchal-500 098, TG. Changed My Name as VEMULA UMAMAHESHWAR REDDY, S/o. Vemnula Narsimha Reddy. NT-327413

★I, UTTARPALLI AHLAD, S/o. Uttarpalli Chandrasekar, Age: 13 Years, DOB: 26/06/2011, shall henceforth be known as UTTARPALLI AHLAAD MAHADEEV, S/o. Uttarpalli Chandrashekar for all Record purpose. NT-327466

★I, UTTERAPALLY HARSHITH, S/o. Uttarpalli Chandrashekar, Age: 11 Years, DOB: 16/11/2013, shall henceforth be known as UTTARPALLI HARSHITH MAHAVEER, S/o. Uttarpalli Chandrashekar for all Record purpose. NT-327466

LOST

★I, KUPPILI GOPINATH, S/o. Kuppili Nageswara Rao, R/o. H.No. 4-205/8, Plot No. 06, Balaji Enclave, Jillelaguda, Near Ward Office, Balapur, Meerpet P.O., KV Ranga Reddy Dist., Hyderabad-500 097, Telangana. Lost My Passport issued by concerned Department of Passport Officers, Visakhapatnam vide Passport No: B3123765, while House renewal on 15-10-2024. If anybody found, please Contact: 8121120248. NT-329054

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

బిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L.: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

హెబ్రోన్ చర్చి వద్ద ఉద్రిక్తం

చిక్కడపల్లి, జనవరి 23: ప్రఖ్యాతి గాంచిన హెబ్రోన్ చర్చిలో గురువారం సాయంత్రం మరోసారి ఉద్రిక్తత నెలకొన్నది. హెబ్రోన్ చర్చి సొసైటీ అధికార ప్రతినిధి రాగి పీటరాచారి తన అనుచర వర్గంతో చర్చి లోపలికి రావడంతో ఉద్